మండల పరిషత్ కార్యాలయంలో జ్ఞాపికలతో ఎంపీపీ, ఎంపీటీసీలు

ఎంపీపీగా అవకాశమిచ్చింది రామన్నే..

- భావోద్వేగానికి గురైన పిల్లి రేణుక
- ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ సత్కారం

ఎల్లారెడ్డిపేట, జూలై 3: ఎంపీపీగా గెలుపొందక ముందు పొలం పని, ఉపాధిహామీ పని, బీడీలు చేసుకుంటూ ఉండేదాన్ని.. తన భర్త కిషన్ ఉద్యమకాలంలో చేసిన సేవలను గుర్తించి తనకు ఎంపీపీగా అవకాశం కల్పించింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆరేనని ఎంపీపీ పిల్లి రేణుక కంటతడిపెడుతూ చెప్పింది. బుధవారం తమ మండల సర్వసభ్య చివరి సమావేశం కావడంతో భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ఎంపీటీసీగా పార్టీ టికెట్ వస్తుందో రాదోనన్న సందర్భంలో టికెట్ ఇప్పించి గెలుపునకు, ఎంపీపీ కావడానికి కేటీఆర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అందించిన సహకారం మరిచిపోలేనన్నారు. గతంలో ఎప్పుడూ లేనంత అభివృద్ధి జరిగి శిలాఫలకలపై తరతరాలు గుర్తుంచుకునేలా తమ పేరు నమోదు కావడం సంతృప్తిగా ఉందన్నారు. జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, శరవేగంగా దూసుకుపోయిన అభివృద్ధి కాలంలో తాము పని చేశామని చెప్పుకోవడానికి గర్వపడుతున్నామన్నారు. 15రోజుల క్రితమే 115మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరైనప్పటికీ పంపిణీ చేయకపోవడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ, భవిష్యత్‌లో ప్రజల మధ్య ఉంటే మరిన్ని మెరుగైన అవకాశాలు వస్తాయని తెలిపారు. వైస్ఎంపీపీ కదిరె భాస్కర్ మాట్లాడుతూ, పార్టీ టికెట్ తనకు ఇచ్చినప్పటికీ తమ పార్టీలోనే కొందరు రెబల్ పెట్టి తనను ఓడించే కుట్రలు చేశారని.. ఇలా జరుగడం మంచి సంప్రదాయం కాదని ఆవేదన చెందారు. కోఆప్షన్ సభ్యుడు జబ్బార్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులైనా ఎంపీటీసీలకు వేతనాలు అందలేదని, వాటిని మంజూరు చేయాలన్నారు. తర్వాత ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను అధికారులు సన్మానించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీడీవో సత్తయ్య ఉన్నారు.

సమాజాన్ని చైతన్యపర్చడంలో

జర్నలిస్టులది కీలక పాత్ర

సిరిసిల్ల రూరల్, జూలై 3: సమాజాన్ని చైతన్యపరచడంతోపాటు సామాజిక రుగ్మతలు, సాంఘిక దూరాచారాలను వెలికితీయడంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం తంగళ్లపల్లిలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజులతో కలిసి ప్రారంభించారు. అనంతరం విప్, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ కోడి అంతయ్య, భవన నిర్మాణం చేసిన మోర లక్ష్మీరాజంను ప్రెస్‌క్లబ్ సభ్యులు సన్మానించారు. ఇక్కడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతుల అంజనేయులు, ప్రధాన కార్యదర్శి రంగు శ్యాం, ఉపాధ్యక్షుడు సిరిపాక ప్రణయ్, కోశాధికారి గోనెపల్లి పరశురాములు, సహాయ కార్యదర్శి దుబ్బాక రాజు, సాంస్కృతిక కార్యదర్శి కలికోట చందు, కార్యనిర్వహక కార్యదర్శి రెడ్డి రాజశేఖర్, గౌరవ సలహాదారులు పిల్లి శ్రీనివాస్, అందె దేవేందర్, సామల గట్టు, వెంగళ శ్రీనివాస్, పుర్మాణి రాంలింగారెడ్డి, మోర శ్రీకాంత్, జలగం అనిల్‌రావు, బర్ల బాబు, మధు, రాజేశ్, దినేష్, శ్రీనాథ్, పరశురాములు, సాగర్ ఉన్నారు.

సంరక్షించేవారికే రాజన్న కోడెలు

- ఇకనుంచి ప్రతినెలా రైతులకు ఉచితంగా పంపిణీ
- విక్రయించినట్టు తెలిస్తే చర్యలు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి రైతులకు కోడెలు అందజేత

వేములవాడ, జూలై 3: రాజన్న కోడెలను సంరక్షించుకుంటామని అంగీకారం తెలిపిన అర్హులైన రైతులకు మాత్రమే ఉచితంగా కోడెలు అందిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రాజన్న ఆలయ గోశాలలో కోడెలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి రైతులకు ఉచితంగా రాజన్న కోడెలు, ఆవులను అందజేశారు. అనంతరం విప్ మాట్లాడుతూ, కోరిన కోర్కెలు తీరిన తరుణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి రైతులు కోడెలను అప్పగించే విధానం ఉందన్నారు. అయితే రాజన్న గోశాలలో 400గోవుల సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం అందులో 1500కి పైగా కోడెలు, గోవులు ఉండడంతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో అర్హులైన పేద రైతులకు, ఇతర గోశాలలకు ఉచితంగా కోడెలు, ఆవులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గోశాలలో కోడెల సంరక్షణకు వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి అర్హులైన రైతులకు రెండు కోడెలను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కోడెలను పొందిన రైతులు ఇతరులకు విక్రయించినట్టు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకనుంచి ప్రతినెలా అర్హులైన రైతులకు ఉచితంగా కోడెలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన రైతులను ప్రత్యేక కమిటీ ద్వారా విచారించి, ఎంపిక చేస్తామన్నారు. ఇక్కడ ఆలయ ఇన్‌చార్జి ఈవో వినోద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి రాధా కిషన్‌రెడ్డి, పశువైద్యాధికారి ప్రశాంత్‌రెడ్డి, ఏఈవోలు శ్రీనివాస్, ప్రతాప్ నవీన్, పర్యవేక్షకులు మహేశ్, శ్రీరాములు, కమిటీ సభ్యుడు మోటూరి మధుసూదన్, తదితరులు ఉన్నారు.

గోశాలలో మహిళా రైతుకు ఉచితంగా రాజన్న కోడెలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఈవో వినోద్‌రెడ్డి

విప్‌ను కలిసిన ఆలయ ఈవో

వేములవాడ టౌన్, జూన్ 3: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను రాజన్న ఆలయ ఇన్‌చార్జి ఈవో వినోద్‌రెడ్డి వారి స్వగృహంలో పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విప్‌కు ఆలయ ఇన్‌చార్జి ఈవో స్వామివారి ప్రసాదం అందించి శాలువా కప్పి సత్కరించారు.

జవాబుదారితనంతోనే గుర్తింపు

ఎంపీపీ వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

బోయినపల్లి, జూలై 3: అధికారులు జవాబుదారితనంతో పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పని చేయాలన్నారు. తహసీల్దార్ పుష్పలత మాట్లాడుతూ, వన మహోత్సవం రోజున ప్రొటోకాల్ ఎందుకు పాటించలేదని, పలు పనులపై సమీక్ష ఏర్పాటు చేస్తే ఎందుకు రావడట్లేదని ఈజీఎస్ అధికారులను ప్రశ్నించారు. ఈ మేరకు ఈజీఎస్ ఏపీవో సబిత సభకు క్షమాపణ చెప్పగా, తీరుమార్చుకుని ప్రొటోకాల్ పాటించాలని తహసీల్దార్ సూచించారు. అనంతరం ఎంపీపీతోపాటు, ఎంపీటీసీలు కంకణాల వనజ, కొంకటి శీరిష, అక్కెనపల్లి ఉపేందర్, బదిలీపై వెళ్లిన ఎంపీడీవో రాజేందర్‌రెడ్డిని అధికారులు సన్మానించారు. ఇక్కడ పీఆర్ డీఈఈ సత్యనారాయణ, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో జయశీల, ఏవో ప్రణీత, ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్, ఏపీవో సబిత పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

ఎల్లారెడ్డిపేట, జూలై 3: మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో అల్మాస్‌పూర్‌కు చెందిన దరావత్ రేఖ, ఉచ్చిడి పల్లవిత, దుమాలకు చెందిన శాగ ఐశ్వర్య, గొల్లపల్లికి చెందిన మ్యాన రిషిత, బొప్పాపూర్‌కు చెందిన శ్రీపాద మధుర మీనాక్షి, బండలింగంపల్లికి చెందిన గొల్లపల్లి వైశాలికి ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చినట్లు పాఠశాలల హెచ్ఎంలు తెలిపారు.

చందుర్తి, జూలై 3: మూడపల్లికి చెందిన వట్టిమల్ల మణీచరణ్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం మల్లేశం, ఉపాధ్యాయుడు ప్రతాప నవీన్ తెలిపారు. అలాగే పదో తరగతి ఫలితాల్లో 9.8జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. కాగా, మణీచరణ్‌ను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

కోనరావుపేట, జూలై 3: కోనరావుపేట మండలం సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన లక్కం అక్షయ, ఎర్రవల్లి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు మంజూలదేవి తెలిపారు. అలాగే కనగర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో రుతిక, అక్షయ ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వినోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ ఎర్రవెల్లి దివ్య, సింగిల్ విండో వైస్‌చైర్మన్ అనుపాటి భూంరెడ్డి విద్యార్థినులను అభినందించారు.

పదవులు లేకున్నా ప్రజాసేవ చేస్తాం

వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో పదవివిరమణ పొందిన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు సన్మానిస్తున్న అధికారులు

వేములవాడ రూరల్, జూలై3: పదవులు లేకున్నా ప్రజా సేవలోనే కొనసాగుతామని వేములవాడ ఎంపీపీ బూర వజ్రమ్మ స్పష్టం చేశారు. బుధవారం వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యులతో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ఐదేండ్లుగా తనకు సహకరించిన తోటి ఎంపీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవ చేయడం అనేది దేవుడిచ్చిన వరంలాంటిందన్నారు. తమవంతుగా ప్రజా సేవ చేశామన్నారు. అనంతరం జడ్పీటీసీ మ్యాకల రవి మాట్లాడుతూ, ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చామని, రాను న్న రోజుల్లో మరింత సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం జడ్పీటీసీ మ్యాకల రవి, వైస్ఎంపీపీ దేవరాజు, ఎంపీటీసీలు ఆర్సీరావు, లహరి, సువర్ణ, రాజశేఖర్‌ను సన్మానించారు. ఇక్కడ ఎంపీవో శ్రీధర్, తదితరులు ఉన్నారు. అలాగే వేములవాడ రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ బండ మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో ఏజెండా అంశాలను అధికారులు సమావేశంలో వివరించారు. అలాగే పదవీకాలం ముగియడంతో ఎంపీటీసీలను సన్మానించారు. ఇక్కడ ఎంపీపీ బండ మల్లేశం, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీలు, తదితరులు ఉన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్ అరుణ-రాఘవరెడ్డి దంపతులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ-చక్రపాణి దంపతులు

జడ్పీ చైర్‌పర్సన్‌కు సన్మానం

రాజన్న సిరిసిల్ల, జూలై 3 (నమస్తే తెలంగాణ): జిల్లా పరిషత్ పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్నందున చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవరెడ్డి దంపతులతోపాటు సభ్యులందరినీ అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్లు జిందం కళ, రామతీర్థపు మాధవి, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణితో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు సత్కరించారు.

6నుంచి ఎఫ్‌సెట్ ధ్రువపత్రాల పరిశీలన

వేములవాడ రూరల్, జూలై 3: ఎఫ్‌సెట్ ర్యాంకులు సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాలను ఈ నెల 6నుంచి పరిశీలించనున్నట్టు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఈ నెల 4 నుంచి 12వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం నింపడం, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించుకొని సహాయ కేంద్రాన్ని ఎంచుకొని స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈ నెల 6 నుంచి 13వరకు స్లాట్ బుకింగ్ చేసుకున్న వారి ధ్రువపత్రాల పరిశీలన, 8నుంచి 15వరకు కళాశాలలో కోర్సుల ఎంపికకు ఆప్షన్లు ఎంచుకోవచ్చన్నారు. 15న ఐచ్చికాలను స్తంభింపజేయడం, 19న సీట్ల కేటాయింపు, 23వరకు సెల్ఫ్ రిపోర్టింగ్, ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. అభ్యర్థులు ఒరిజినల్స్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలన్నారు.

'రైతుభరోసా'పై అభిప్రాయాల సేకరణ

ఇల్లంతకుంట, జూలై 3: రైతుభరోసా పథకం అమలుపై గాలిపెల్లిలో పీఏసీఎస్ సహకారంతో రైతువేదికలో రైతుల అభిప్రాయాలు బుధవారం సేకరించామని డీసీఎంఎస్ అధికారి బుద్ధనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుద్ధనాయుడు మాట్లాడుతూ, రైతుభరోసాపై అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, ఏవో సురేశ్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఏఈవోలు, రైతులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, జూలై 3: రైతుభరోసాపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించామని డీఏవో భాస్కర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పెట్టుబడి సాయం, ఎరువుల యాజమాన్యం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పంటలు వేసే విధానంపై వివరించారు. ఇక్కడ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు, వ్యవసాయశాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

బోనాల వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కాలనీవాసులు

బోనాల వేడుకలు

వేములవాడ, జూలై 3: పట్టణంలోని గాంధీనగర్ 19వ వార్డు, అంబేద్కర్ సంఘం, 9వ వార్డు సుభాష్‌నగర్‌లోని ఆదర్శ అంబేద్కర్ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకకు మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి హాజరయ్యారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని.. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో గాంధీనగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కుమ్మరి శంకర్, కౌన్సిలర్ కుమ్మరి శిరీష శ్రీనివాస్, పెంట బాబు, పెంట దుర్గాప్రసాద్, సుభాష్‌నగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుర్రం తిరుపతి, పిట్టల శ్రీను, సంటి అంజిబాబు, అశోక్ ఉన్నారు.

వంతెన పనులు పూర్తి చేయండి

వేములవాడ రూరల్, జూలై 3: బిడ్జి, చెక్ డ్యామ్‌ల నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటలో నక్కవాగు, జయవరం, బొల్లారం గ్రామాల్లోని మూలవాగు పక్కనే నిర్మిస్తున్న చెక్‌డ్యామ్ పనులను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి బుధవారం పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

కోనరావుపేట, జూలై 3: మామిడిపల్లి నుంచి నిజామాబాద్, వెంకట్రావుపేట నుంచి బావుసాయిపేట, వట్టిమల్ల నుంచి నిమ్మపల్లి, కొండాపూర్ నుంచి నిమ్మపల్లి గ్రామాల మధ్యలో ధ్వంసమైన లోలెవల్ బ్రిడ్జిలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. ఇక్కడ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతి రెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పాషా, ఎంపీటీసీ యాస్విన్‌పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్ ఉన్నారు.

సెస్‌కు బకాయిల మోత

- ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు జారీ చేసిన సంస్థ
- సకాలంలో బిల్లులు చెల్లించాలి
- ఏఈ సిద్ధార్థ్

వేములవాడ, జూలై 3: ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బకాయిలు విద్యుత్ సంస్థ సెస్‌కు గుదిబండగా మారుతున్నాయి. సామాన్య ప్రజలు ₹100 బాకీ ఉంటే విద్యుత్ కనెక్షన్ తొలగించే అధికారులు, ప్రభుత్వ కార్యాలయాలు ₹కోట్లల్లో బాకీ ఉన్నా వసూలు చేయడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు ₹2.90కోట్లు ఉండగా, ఇందులో పెద్ద మొత్తంలో మున్సిపల్ ఆఫీస్ ₹2.66కోట్ల బకాయి పడింది. బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించామని, ఇప్పటికే నోటీసులు జారీ చేశామని సెస్ అధికారులు వెల్లడించారు.

బకాయిలు ఉన్న కార్యాలయాలు ఇవే..

మున్సిపల్ పరిధిలో విద్యుత్ సంస్థ సెస్‌కు పలు ప్రభుత్వ శాఖలు బకాయిపడ్డాయి. ఇందులో మున్సిపల్ కార్యాలయం ₹2.66 కోట్లు, ఏరియా దవాఖాన ₹10.90 లక్షలు, తహసీల్ ఆఫీస్ ₹3.4లక్షలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ₹2.49లక్షలు, పట్టణ పోలీస్ స్టేషన్, వసతి సముదాయాలు ₹లక్ష, ఇతర ప్రభుత్వ కార్యాలయాలతో కలిపి దాదాపుగా ₹2.90కోట్ల బకాయిలు సెస్ సంస్థకు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు తక్షణమే బకాయిలు చెల్లించాలని సెస్ అధికారులు నోటీసులు జారీ చేశారు.

నోటీసులు పంపించాం

విద్యుత్ బకాయిలు ఉన్న కార్యాలయాలకు నోటీసులు ఇస్తున్నాం. అత్యధికంగా మున్సిపల్ ఆఫీస్సే ₹2.66కోట్ల బాకీ ఉంది. మిగతా కార్యాలయాలకు కూడా నోటీసులు ఇచ్చాం. గడువులోగా బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తాం.

– సిద్ధార్థ్, సెస్ ఏఈ (వేములవాడ)

మత్స్యకారుల సంక్షేమానికి చర్యలు

కలెక్టరేట్, జూలై 3:మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చొప్పరి రామచంద్రం అధ్యక్షతన పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మత్స్యకారుల సంక్షేమం కోసం చేపట్టాల్సిన పలు అంశాలపై చర్చించారు. రాబోయే రోజుల్లో జిల్లాలోని 116ప్రాథమిక సహకార సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడానికి ఎజెండా రూపొందించారు. సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్, వైస్‌చైర్మన్ అంబటి శేఖర్, పాలకవర్గ డైరెక్టర్లు గాడిచర్ల దేవయ్య, గాడిచర్ల శ్రీనివాస్, జెట్టి దేవయ్య, నిమ్మల బాబు, పిట్టల బాబు, పని శివరామకృష్ణ, పరశురాములు పాల్గొన్నారు.

రాజన్న సన్నిధిలో విప్ అడ్లూరి

కోడెమొక్కు చెల్లించుకుంటున్న విప్

వేములవాడ టౌన్, జూలై 3: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం ప్రభు త్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దర్శించుకున్నారు. రాజన్నకు కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వదించగా, పర్యవేక్షకుడు తిరుపతిరావు స్వామివారి ప్రసాదం అందించారు. ఇక్కడ పర్యవేక్షకుడు శ్రీరాములు, ఆలయ ఇన్‌స్పెక్టర్ల్ అశోక్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బింగి మహేశ్, నాయకులు ఇప్పపుల అజయ్, కనికరపు రాకేశ్ ఉన్నారు.

అధ్యాపకుడిని సన్మానిస్తున్న కొండూరి రవీందర్‌రావు, నేతలు

ఉత్తమ సేవలతో గుర్తింపు

గంభీరావుపేట, జూలై 3: విద్యార్థులకు అందించిన ఉత్తమ సేవలతో అధ్యాపకులకు గుర్తింపు ఉంటుందని కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ అధ్యాపకుడు కృష్ణమూర్తి బుధవారం పదవీ విరమణ పొందగా, ఈ కార్యక్రమానికి కొండూరి హాజరై సన్మానించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, నాయకులు పెద్దవేని వెంకటియాదవ్, ఎగదండి స్వామి, దేవేందర్, వహీద్, శ్రీనివాస్, అధ్యాపకులు ఉన్నారు. అలాగే మండల కేంద్రంలో శనిగరం మహేశ్, మద్దనవేని నారాయణ, కుశిగుంపుల వినోద ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను కొండూరి పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

దేవయ్యకు సత్కారం

ఎల్లారెడ్డిపేట, జూలై 3: నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలలో 40ఏండ్లు స్వీపర్‌గా విధులు నిర్వర్తించిన దరలిపెల్లి దేవయ్యను కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు రాధారపు శంకర్ స్కూల్‌లో సన్మానించారు. దేవయ్య గుండె సంబంధిత, ఆయన భార్య వెంకటలక్ష్మి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతుండగా, పాఠశాల పూర్వ విద్యార్థులు రూ.28వేల ఆర్థిక సాయం అందించారు.

ఇద్దరు సీఐల బదిలీ

తెలంగాణ చౌక్, జూలై 3: జిల్లాలో ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్-1 ఇన్‌చార్జి ఐజీ సుధీర్‌బాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి, రూరల్ సీఐ సదన్‌కుమార్‌ను మల్టీజోన్-1 ఐజీ కార్యాలయానికి అటాచ్డ్ చేశారు. కాగా, నూతనంగా సిరిసిల్ల టౌన్ సీఐగా కే కృష్ణ, రూరల్ సీఐగా కే మొగిలిని నియమిస్తున్నట్లు వెల్లడించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చందుర్తి, జూలై 3: లింగంపేట జిల్లా పరిషత్ ఉన్నతత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు కవిత, అనిత, జయమ్మను బుధవారం ఎంపీటీసీ పెగ్గెర్ల రమేశ్‌రావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఇక్కడ హెచ్ఎం ఉమారాణి, ఉపాధ్యాయులు గ్రామస్తులు ఉన్నారు.

ఆత్మీయ సన్మానం

సిరిసిల్ల టౌన్, జూలై3: సిరిసిల్లకు చెందిన డాక్టర్ చిటికెన కిరణ్‌కుమార్‌ను చేనేత వస్త్ర వ్యాపార సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సాహితీవేత్త, రచయితగా అనేక అవార్డులు అందుకున్న కిరణ్‌కుమార్‌ను బుధవారం స్థానిక వస్త్ర వ్యాపార సంఘ భవనంలో సంఘం సభ్యులు సత్కరించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, ప్రధాన కార్యదర్శి గౌడ రాజు ఉన్నారు.

పంటపొలాల సందర్శన

రుద్రంగి, జూలై 3: మండల కేంద్రంలో రైతులు సాగు చేసిన మక్కజొన్న, పత్తి పంటలతోపాటు వరి నారుమడులను జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు బుధవారం పరిశీలించి, రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం కరీంనగర్ కోఆర్డినేటర్ డా కే మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, రైతులు మధ్యకాలిక రకాలను ఈ నెల 15వరకు, స్వల్పకాలిక రకాలను జూలై చివరిదాకా నారు పోసుకోవచ్చని తెలిపారు. నారుమడిని బాగా దున్ని రెండు లేదా మూడుసార్లు దమ్ము చేసి ఎత్తు నారుమళ్లను తయారు చేసుకోవాలన్నారు. నారు పీకడానికి ముందు గుంట నారుమడికి 400గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గు